PRGI - TGTEL/25/A0348

జాతీయ తెలుగు దినపత్రిక

Published by
తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్

# సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

గురువారం 22-10-2026 | పేజీలు : 8 | వెల రు : 2/- | సంపుటి : 2 సంచిక :141 | ప్రచురణ: సూర్యాపేట | ఎడిటర్ : శెట్టి వెంకటేష్

## నామినేషన్ల గడువు పొడిగింపుపై పిటిషన్..
## సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



దిల్లీ: ఏపీలోని మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల దాఖలుకు గడువు పొడిగించాలన్న వైకాపా పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 19 చోట్ల తమను నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారని ఆ పార్టీ తన పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం..

మిగతాది 2లో

## అలాంటి కుట్రల్ని సహించేది లేదు..
## దేశం కోసం ఏకం కావాలి: ప్రధాని మోదీ

**దేశాన్ని విభజించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు.**

**అలాంటి వారిని వదిలిపెట్టేదిలేదన్న సంకల్పం తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.**

**శత్రువులను దేశమంతా కలిసికట్టుగా ఎదుర్కోవాలని సూచించారు.**

**తూర్పు దిల్లీలో జరిగిన దసరా వేడుకల్లో ప్రధాని పాల్గొని ప్రసంగించారు.**



2లో

"దసరా అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. శత్రువు ఎంత శక్తిమంతుడైనా సత్యం, మానవతతో నిలబడినప్పుడు అంతిమ విజయం మనదే అవుతుంది. భారతీయ తాత్విక చింతనలో దసరా స్ఫూర్తి ఎప్పటికీ అంతర్భాగంగా ఉంటుంది. దసరా వేడుకలు దేశమంతటినీ ఏకం చేస్తాయి.

## వాయు కాలుష్యం ఎఫెక్ట్..
## మళ్లీ ఆంక్షల చట్రంలోకి దిల్లీ!



2లో

దిల్లీలో ఈ నెల 20న వాయు నాణ్యత సూచీ 179గా (మధ్యస్థ కేటగిరీ) నమోదు కాగా.. బుధవారం మధ్యాహ్నం 2గంటలకు 244 (పూర్ కేటగిరీ)కి ఒక్కసారిగా పెరిగిందని సీఏక్యూఎం ఓ ప్రకటనలో పేర్కొంది. రాబోయే రోజుల్లో వాయు నాణ్యత సూచీ 'పూర్' కేటగిరీలోనే ఉంటుందని భారత వాతావరణ శాఖ, ఇతర సంస్థలు అంచనా వేసినట్లు తెలిపింది.

## అమెరికాలోని ప్రతి పిల్లాడికీ స్పేస్‌ఎక్స్ షేరు..
## ఎలాన్ మస్క్ ప్రకటన

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కీలక ప్రకటన చేశారు.



2లో

## పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం:

- పోలీసు శాఖలో మరో 5 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు.. 2028 నాటికి అన్ని ఖాళీలు భర్తీ
- పోలీసు అమరవీరుల పరిహారం భారీగా పెంపు.. హోంగార్డుల ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు పెంపునకు ఆదేశాలు
- మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం.. డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం



విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అమరుల కుటుంబాలు ఒంటరివి కావని, ప్రభుత్వం, పోలీసు శాఖ, తెలంగాణ సమాజం వారికి అండగా నిలుస్తాయని భరోసా ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొంటూ పోలీసు శాఖను బలోపేతం చేయడంతో పాటు సిబ్బంది సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ రక్షణ కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసుల సేవలను కొనియాడారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన దేవ్ సింగ్, ప్రమోద్ కుమార్, గాజుల సౌమ్య వంటి పోలీసుల త్యాగాలను మరువలేమని అన్నారు.

2028 నాటికి పోలీసు శాఖలో ఖాళీల భర్తీ

రాష్ట్రంలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేసేందుకు పోలీసు శాఖలో నియామకాలకు చర్యలు తీసుకుంటున్నామని సీఏం తెలిపారు. మరో 5 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టామని, 2028 నాటికి పోలీసు శాఖలోని అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 112 మంది డీఎస్పీలను నియమించామని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించడం ద్వారా వారికి ఉపాధి కల్పించడంతో పాటు ఆత్మగౌరవాన్ని పెంపొందించామని తెలిపారు. పోలీసు శాఖలోని అన్ని స్థాయిల్లో సిబ్బంది కొరతను అధిగమించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

## అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం
## : సీఏం రేవంత్‌రెడ్డి



2లో

**"పోలీసు శాఖను బలోపేతం చేసేందుకు మా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.. 4,773 కానిస్టేబుల్ సహా మొత్తం 7,437 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చాం. 2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలను విడతల వారీగా భర్తీ చేస్తాం. 112 మంది డీఎస్పీలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ చేశాం.**

హైదరాబాద్: ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను కోల్పోయిన అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ సీఏం రేవంత్‌రెడ్డి అన్నారు. గోషామహల్ పరేడ్ మైదానంలో బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సీఏం పాల్గొన్నారు. అమరవీరుల స్థూపం వద్ద డీజీపీ సీవీ ఆనంద్‌తో కలిసి సీఏం నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. సమాజం కోసం ప్రాణాలర్పించిన వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత అని సీఏం అన్నారు. ఈ ఏడాది 155 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోవటం బాధాకరమన్నారు. శాంతిభద్రతలు బాగుంటేనే రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. కొత్త సవాళ్లకు అనుగుణంగా పోలీసుశాఖ మార్పులు చేసుకుంటోందని చెప్పారు.

## ఇండీ కూటమి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడతాం



## డంప్‌యార్డుపై పోరు..
## ఈ నెల 27 నుంచి ఎంపీ ఈటల పాదయాత్ర



2లో

**జవహర్ నగర్ డంప్‌యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.డంప్ యార్డు నుంచి వెలువడుతున్న మీథేన్ గ్యాస్‌తో పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.**

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
22-10-2026

# సంపాదకీయం

## మన విమర్శకు కావాలి కొత్త చూపు

తెలుగులో కథలూ, కవితలూ, నవలలూ నిరంతరం వెలువడుతున్నాయి. వాటిని పరిచయం చేసే సమీక్షలూ వస్తున్నాయి. అయితే ఒక రచనలోని సాహిత్య విలువను నిర్ధారించడానికీ, దాని అంతర్గత వైరుధ్యాలను వెలికితీయడానికీ, రచయిత ప్రతిపాదించిన భావాలకూ రచన సాధించిన కళాత్మక ఫలితానికీ మధ్యనున్న అంతరాన్ని విశ్లేషించడానికీ ఎంత ప్రయత్నం జరుగుతోంది? విమర్శకులు లేరనో, విమర్శ అంతరించిపోయిందనో నిర్ధారించడం తొందరపాటు. కానీ వెలువడుతున్న విమర్శలో ఎంత భాగం పాఠకుల అవగాహనను విస్తరిస్తోంది, ఒక రచనను వాళ్ళు అంతకుముందు చూడని కోణాల్లో చూడటానికి ఎంతవరకు తోడ్పడుతోంది?

ఈ అంశంపై ఇటీవల ఆంధ్రజ్యోతి 'వివిధ'లోనే కొంత చర్చ జరిగింది. ఈ చర్చలో విమర్శకు ప్రమాణాలు అవసరమా, బహుళ ప్రమాణాల పాత్ర ఏమిటి, పరిశోధనకూ విమర్శకూ మధ్య సంబంధం ఎలాంటిది, గత విమర్శా సంప్రదాయాల నుంచి వర్తమానం ఏం స్వీకరించాలి వంటి ప్రశ్నలు ముందుకొచ్చాయి. ఈ చర్చలోని భిన్నాభిప్రాయాలను ఒకే తీర్పుతో పరిష్కరించలేం. ఒకే ప్రమాణాన్ని అన్ని రచనలకూ వర్తింపజేయడమూ సరికాదు; అలా అని ప్రతి రచన తనకంటూ ఒక ప్రమాణాన్ని సృష్టించు కుంటుందని చెప్పి మూల్యాంకన బాధ్యత నుంచీ తప్పించుకోలేం. ప్రమాణాలు బహుళంగా ఉండవచ్చు. కానీ వాటి అన్వయం తార్కికంగా ఉండాలి. విమర్శకులు తాము ఎంచుకున్న ప్రమాణం ఏమిటో, దాన్ని రచనకు ఎందుకు వర్తింపజేస్తున్నారో, తమ నిర్ణయానికి పార్శ్వంలో ఎట్లాంటి ఆధారాలున్నాయో వివరించాలి. ప్రమాణాల బహుళత్వం విమర్శకు స్వేచ్ఛనివ్వాలి; ఏకపక్షతకు ముసుగు కాకూడదు.

రచనలో వస్తువూ, భాషా, శిల్పం బాగున్నాయని చెప్పడం విమర్శ కాదు. అవి ఎట్లా పనిచేస్తున్నాయో నిరూపించాలి. ఉదాహరణకు, ఒక కథ కులవివక్షను వ్యతిరేకిస్తోందనుకుందాం. అందులో అణచివేతకు గురైన పాత్ర బాధను రచయిత హృదయవిదారకంగా చిత్రించవచ్చు. కానీ ఆ పాత్ర కథలో తన జీవితాన్ని తానే నడిపించే వ్యక్తిగా నిలుస్తోందా? తన నిర్ణయాలతో, కోరికలతో, ఆలోచనలతో కథా గమనాన్నే ప్రభావితం చేస్తోందా? లేక ఆధిపత్య వర్గానికి చెందిన మరో పాత్రలో పరివర్తన తీసుకురావడానికి మాత్రమే ఉపయోగపడుతోందా? రెండో పరిస్థితిలో రచయిత ప్రకటించిన సామాజిక నిబద్ధతకూ, కథా నిర్మాణం సాధించిన ఫలితానికీ మధ్య వైరుధ్యం ఉండవచ్చు. అణచివేతను ఖండించే రచన సైతం అణచివేతకు గురైన పాత్రకు స్వతంత్రతను నిరాకరించవచ్చు. ఈ వైరుధ్యాన్ని గుర్తించడం రచయిత ఉద్దేశాన్ని అనుమానించడం కాదు; ఆ ఉద్దేశం కళాత్మకంగా ఎంతవరకు సాకారమైందో పరిశీలించడం.ఇక్కడే సమీక్షకుడికీ విమర్శకుడికీ మధ్య తేడా తెలుస్తుంది. కథలో కులవివక్ష ఉందని గుర్తించడం ఒక విషయం; ఆ వివక్షను కథ ఏ దృక్కోణం నుంచి చిత్రించిందో, బాధిత పాత్రకు ఎంత స్వరాన్నిచ్చిందో, కథ ముగింపు మొదట ప్రతిపాదించిన విలువలను బలపరుస్తోందో బలహీనపరుస్తోందో విశ్లేషించడం మరో విషయం. విమర్శ రెండో పని చేయాలి. అయితే పాత్రకు స్వతంత్రత లేకపోవడం రచయిత దృక్పథ పరిమితి కావచ్చు; లేదా పాత్ర అనుభవిస్తున్న అణచివేతను ఉద్దేశపూర్వకంగా ప్రతిబింబించే కథన వ్యూహం కావచ్చు. ఈ రెండింటి మధ్య తేడాను నిర్ధారించకుండా రచనకు తీర్పు ఇవ్వడం కూడా తొందరపాటే. విమర్శకు కావాల్సింది లోపాలను వెతికే చూపు మాత్రమే కాదు; ఒక అంశం లోపమా, కళాత్మక వ్యూహమా అని తేల్చగల వివేచన.ఈ దృష్టితోనే వెల్చేరు నారాయణరావు 'తెలుగులో కవితా విప్లవాల స్వరూపం' లాంటి గ్రంథాల్ని చదవాలి. కాలానుగుణంగా కవిత్వ సరళిలో వచ్చిన మార్పును కొత్త వస్తువుల్నీ, కొత్త పదాల్నీ ప్రవేశించడానికే పరిమితం చేయకుండా, సాహిత్య సంప్రదాయాలూ, అభిరుచులూ, విలువలూ మారే విస్తృత ప్రక్రియగా పరిశీలించడానికి ఆ గ్రంథం ఉపయోగపడుతుంది. అలాగే రాచమల్లు రామచంద్రారెడ్డి విమర్శలోని నిర్దిష్టమైన అభిప్రాయ ప్రకటనా, వాదనను తార్కికంగా నిర్మించే పద్ధతీ అధ్యయనం చేయదగినవి. అయితే ఈ గత విమర్శకుల పద్ధతుల్ని నేటి రచనలన్నింటికీ యథాతథంగా వర్తింపజేయడం వీలవదు. పాత ప్రమాణాల్ని పూర్తిగా వదిలేయాల్సిన అవసరమూ లేదు. వాటి పరిమితులను గుర్తించి, మారిన సామాజిక అనుభవాల వెలుగులో పునఃపరిశీలించాలి. సంప్రదాయం విమర్శకు పునాది కావచ్చు; అది కొత్త ప్రశ్నలకు అడ్డుకట్ట కాకూడదు.దళిత, స్త్రీవాద, బహుజన, ముస్లిం, ప్రాంతీయ అస్తిత్వ సాహిత్యాలు తెలుగు విమర్శ పరిధిని విస్తరించాయి. గతంలో సాధారణ మానవ అనుభవంగా పరిగణించిన అనేక అంశాల వెనుక కులమూ, లింగమూ, వర్గమూ, మతమూ, ప్రాంతాల ఆధారంగా ఏర్పడిన అసమానతలను గుర్తించడానికి అవి కొత్త పరికరాలను అందించాయి. అయితే ఒక రచన నిర్దిష్ట అస్తిత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్నంత మాత్రాన విమర్శకు అతీతం కాదు. సామాజికంగా అవసరమైన రచన కళాత్మకంగానూ బలహీనమై ఉండవచ్చు. కళాత్మకంగా ప్రభావవంతమైన రచనా సామాజికంగానూ ప్రశ్నించదగిన భావాలనే సమర్థించవచ్చు. ఈ రెండు అవకాశాలనూ విమర్శ తెరిచి ఉంచాలి. అస్తిత్వ సాహిత్యాన్ని దాని సామాజిక నేపథ్యం నుంచి వేరు చేసి చూడటం ఎంత పొరపాటో, దాని సామాజిక ప్రాధాన్యమే కళాత్మక మూల్యాంకనానికి సరిపోతుందని భావించడమూ అంతే పొరపాటు.స్త్రీల అణచివేతను చిత్రించే కథలో స్త్రీ పాత్రకు నిర్ణయాధికారం లేకపోవడం రచయిత ఉద్దేశపూర్వకంగా చిత్రించిన సామాజిక వాస్తవమా, లేక రచయిత దృక్పథంలోని పరిమితా? ఈ ప్రశ్నకు సమాధానం కథలోని ఒక సంఘటనను విడిగా పరిశీలించడం ద్వారా మాత్రమే దొరకదు. పాత్రల మధ్య అధికార సంబంధాలూ, కథకుడి వ్యాఖ్యానమూ, పాత్రల నిర్ణయాలూ, కథా గమనమూ, ముగింపూ.. వీటన్నింటినీ కలిపి చదవాలి. అలాగే రచయిత అభిప్రాయాన్నీ కథకుడి వ్యాఖ్యానాన్నీ పాత్ర దృక్పథాన్నీ ఒకటిగా భావించకూడదు. ఒక పాత్ర పక్షపాతంతో మాట్లాడినంత మాత్రాన రచయితా అదే పక్షపాతాన్ని సమర్థిస్తున్నాడని నిర్ధారించలేం. రచనను సమగ్రంగా చదవడమంటే దానిలో వ్యక్తమైన అభిప్రాయాలతో పాటూ, కథన క్రమంలో మౌనంగా మిగిలిపోయిన అనుభవాలనూ, విస్మరించబడిన అవకాశాలనూ పరిశీలించడం.

సమకాలీన విమర్శ ఎదుర్కొంటున్న మరో సమస్య పుస్తక ప్రచారానికీ స్వతంత్ర సాహిత్య పరిశీలనకూ మధ్యనున్న అంతరం తగ్గిపోవడం. 2025 ఫిబ్రవరి 'ఈమాట' వెబ్‌మేగజైన్ సంపాదకీయం, పుస్తకాల ముందుమాటలూ బ్లర్బ్‌లే సమీక్షలనూ, విమర్శలనూ వెనక్కి నెట్టేస్తున్న ధోరణిని ప్రస్తావించింది. ప్రచురణకూ, పుస్తక విక్రయానికీ ప్రచారం అవసరమే. సమస్య ప్రచారం కాదు; ప్రచార వ్యాఖ్యను స్వతంత్ర మూల్యాంకనంగా చూపడం. రచయితతో వ్యక్తిగత పరిచయమూ, సాహిత్య సంస్థలతో అనుబంధమూ, భావజాల సాన్నిహిత్యాలూ విమర్శకుల నిర్ణయాల్ని ప్రభావితం చేసినప్పుడు రచనకన్నా రచయితకే ప్రాధాన్యం పెరిగే ప్రమాదముంది. రచయితను ప్రశంసించడం ద్వారా ఏర్పడిన సంబంధం రచనను ప్రశ్నించాల్సిన సందర్భంలో విమర్శకుల్ని వెనక్కి లాగకూడదు.

సోషల్ మీడియా ఈ సమస్యకు మరో కోణాన్ని జోడించింది. గతంలో పత్రికల్లో చోటుదొరకని పాఠకులు సైతం ఇప్పుడు అభిప్రాయాలను నేరుగా ప్రకటించ గలుగుతున్నారు. ఇది సాహిత్య చర్చకు విస్తృతిని ఇచ్చింది. ఐతే ప్రశంసల సంఖ్యను సాహిత్య విలువకు ప్రమాణంగా భావించడమూ, తీవ్రమైన పదజాలాన్ని లోతైన విమర్శగా పొరబడటాల్లాంటి ధోరణులూ కనిపిస్తున్నాయి. ఒక పుస్తకానికి వందలాది ప్రశంసలు రావడం దాని కళాత్మక విలువను నిరూపించదు; దానిపై వచ్చిన ప్రతికూల వ్యాఖ్యా విమర్శాత్మకంగా సరైనదనీ చెప్పలేం. ప్రశంసకైనా, నిరాకరణకైనా రచనలో ఆధారాలు చూపించాల్సిందే. విమర్శకుల విశ్వసనీయత, వారి తీర్పు ఎంత కఠినంగా ఉందన్నదానిపై కాకుండా, ఆ తీర్పును ఎంత సమర్థంగా నిరూపించారన్నదానిపై ఆధారపడాలి.

కృత్రిమ మేధస్సు వాడకం పెరుగుతున్న నేపథ్యంలో ఈ బాధ్యత మరింత కీలకం. కథ సారాంశాన్ని చెప్పడమూ, పాత్రల్ని వర్ణించడమూ, సిద్ధాంత పదాల్ని జోడించడమూ ఇప్పుడు సులభం. కానీ ఒక చిన్న సంఘటన మొత్తం కథ అర్థాన్ని ఎట్లా మార్చిందో గుర్తించడమూ, రచయిత చెప్పదలచుకున్నదానికీ కథ వాస్తవంగా వ్యక్తం చేస్తున్నదానికీ మధ్య తేడాను నిరూపించడమూ-- స్వతంత్ర పఠనాన్నీ, సందర్భ పరిజ్ఞానాన్నీ, తార్కిక విశ్లేషణనూ కోరతాయి. టెక్నాలజీని వాడుకోవటం తప్పు కాదు. దాని ద్వారా దొరికిన సమాచారాన్ని పరిశీలించకుండా స్వీయ విశ్లేషణగా ప్రకటించడం మాత్రం సమస్యే. టెక్నాలజీ ఎంత పెరిగినా, విమర్శలో పాఠ్యాధారాల బాధ్యతను అది భర్తీ చేయలేదు.

విమర్శకు సిద్ధాంతం అవసరమే. అయితే, సిద్ధాంతాన్ని నిరూపించడానికి రచనను సాధనంగా మార్చకూడదు; రచనను అర్థం చేసుకోవడానికి మాత్రమే సిద్ధాంతాన్ని ఆశ్రయించాలి. ముందుగానే ఏర్పరచుకున్న అభిప్రాయానికి అనుకూలమైన అంశాలను మాత్రమే ఎంచుకుంటే, విమర్శ తన పరిశీలనా సామర్థ్యాన్ని కోల్పోతుంది. రచన తమ అంచనాలను తప్పని నిరూపించినప్పుడు, విమర్శకుడు ఆ విషయాన్ని ఒప్పుకోగలగాలి. ఒక సిద్ధాంతం రచనలోని కొన్ని కోణాలను వెలుగులోకి తెచ్చి, మరికొన్నింటిని వివరించలేకపోతే ఆ పరిమితిని గుర్తించాలి. విమర్శకుల మేధో నిజాయితీ అంటే తమ అభిప్రాయాన్ని బలంగా ప్రకటించడం మాత్రమే కాదు; దానికి వ్యతిరేకంగా నిలిచే పాఠ్యాధారాలనూ న్యాయబద్ధంగా పరిగణించడం.

తెలుగు సాహిత్యానికి ఇప్పుడు అవసరమైనది రచయితల సంఖ్యకు తగ్గట్టు సమీక్షకుల సంఖ్య పెరగడం మాత్రమే కాదు. ఒకే రచనపై భిన్న పరిశీలనలు రావాలి,

## రెబల్స్ బరిలో ఉంటే సస్పెన్షన్ వేటు తప్పదు:

# చంద్రబాబు హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి

అమరావతి: స్థానిక ఎన్నికల్లో రెబల్స్ బరిలో ఉంటే పార్టీ నుంచి సస్పెన్షన్ వేటు తప్పదని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు హెచ్చరించారు. స్థానిక ఎన్నికల ప్రచారం, ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై పార్టీ ముఖ్యనేతలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రెబల్ అభ్యర్థులతో నామినేషన్లు ఉపసంహరింపజేయాలని దిశానిర్దేశం చేశారు. కూటమి నేతలతో సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. జనసేన, భాజపా అధికారిక అభ్యర్థులున్న చోట కూడా రెబల్స్ లేకుండా చూడాలని పార్టీ నేతలను సీఎం ఆదేశించారు.

స్థానిక ఎన్నికల్లోనూ ప్రజల ఆశీర్వాదం పొందాలని, సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ప్రజలకు వివరించాలని చంద్రబాబు సూచించారు. 'చెప్పాం.. చేస్తున్నాం' అనే నినాదంతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కూటమి పార్టీలతో మిత్రధర్మం పాటిస్తూ క్షేత్రస్థాయిలో సీట్ల సర్దుబాటు సాఫీగా జరిగేలా చూడాలని ఆదేశించారు. టికెట్లు దక్కని ఆశావహులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని, ప్రజలకు సేవ చేసే మంచి అభ్యర్థులనే ఎంపిక చేయాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు

# డంప్‌యార్డుపై పోరు..

## ఈ నెల 27 నుంచి ఎంపీ ఈటల పాదయాత్ర

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: జవహర్ నగర్ డంప్‌యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. డంప్ యార్డు నుంచి వెలువడుతున్న మీథేన్ గ్యాస్‌తో పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 23న జవహర్ నగర్ బాధితులతో సమావేశం, 25న పర్యావరణవేత్తలు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 27 నుంచి డంప్ యార్డుకు వ్యతిరేకంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. చెత్త నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు.

## నామినేషన్ల గడువు పొడిగింపుపై పిటిషన్..

# సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి



దిల్లీ: ఏపీలోని మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల దాఖలుకు గడువు పొడిగించాలన్న వైకాపా పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 19 చోట్ల తమను నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారని ఆ పార్టీ తన పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం.. నామినేషన్ల గడువు మొత్తంగా వాయిదాకు, పొడిగింపునకు నిరాకరించింది. నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారని ఫిర్యాదు చేసిన చోటే పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని ఆదేశించింది.

నామినేషన్లపై ఇప్పటికే ఫిర్యాదులు అందిన చోటే ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నామినేషన్లకు అవకాశం కల్పిస్తే జిల్లా కలెక్టర్ వద్ద కూడా దాఖలుకు పరిశీలించాలని, దీనిపై గురువారంలోపు నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీకి సూచించింది. మరోవైపు అభ్యర్థుల తుది జాబితా ప్రకటన గడువును ఈనెల 25 వరకు సుప్రీంకోర్టు పొడిగించింది. కోర్టుల్లో కేసులు వేయడం తప్ప.. ఎక్కడా ఫిర్యాదులు చేయలేదని ఎస్ఈసీ తెలిపింది. తమ ఆదేశాలపై తీసుకున్న చర్యలపై ఈనెల 27న నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

విచారణ సందర్భంగా వైకాపా ఎంపీలు, నేతలు పలుచోట్ల వ్యవహరించిన తీరును రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నామినేషన్ కేంద్రంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఆయన అనుచరులు చేసిన అరాచకాలను వివరించారు. నామినేషన్ కేంద్రంలో ఉన్న వారిని కారుతో ఢీ కొట్టించిన అంశాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈనెల 15, 16వ తేదీల్లో దురుద్దేశంతో తీవ్ర హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారని.. రాజకీయ కుట్రకు తెరలేపారని ఎస్ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా తెలిపారు. వైకాపా అరాచకంతో భద్రత మధ్య ప్రజలను తరలించాల్సి వచ్చిందన్నారు. పంజాబ్‌లోని పఠాన్‌కోట్ ప్రాంతం నుంచి మారణాయుధాలతో దుండగులను వైకాపా దిగుమతి చేసుకుందని.. వారిని పోలీసులు అరెస్ట్ చేశారని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పంజాబ్ నుంచి వచ్చిన అంతర్రాష్ట్ర ముఠాల దగ్గర ఆయుధాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో ప్రభుత్వం ఎక్కడా రాజీ పడలేదని ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు.

## అలాంటి కుట్రల్ని సహించేది లేదు..

# దేశం కోసం ఏకం కావాలి: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: దేశాన్ని విభజించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. అలాంటి వారిని వదిలిపెట్టేదిలేదన్న సంకల్పం తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శత్రువులను దేశమంతా కలిసికట్టుగా ఎదుర్కోవాలని సూచించారు. తూర్పు దిల్లీలో జరిగిన దసరా వేడుకల్లో ప్రధాని పాల్గొని ప్రసంగించారు.

"దసరా అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. శత్రువు ఎంత శక్తిమంతుడైనా సత్యం, మానవతతో నిలబడినప్పుడు అంతిమ విజయం మనదే అవుతుంది. భారతీయ తాత్విక చింతనలో దసరా స్ఫూర్తి ఎప్పటికీ అంతర్భాగంగా ఉంటుంది. దసరా వేడుకలు దేశమంతటినీ ఏకం చేస్తాయి. సుపరిపాలనకు రామరాజ్యం విజయవంతమైన నమూనా. మనందరి ముందు వికసిత్ భారత్ అనే లక్ష్యం ఉంది. ఈ లక్ష్య సాధనకు రాముడి నుంచి స్ఫూర్తి పొందాలి. కష్టాలు మన ప్రయాణాన్ని అడ్డుకోలేవని శ్రీరాముడే ప్రవచించారు. రామరాజ్యంలో ఎవరిపట్లా వివక్ష ఉండదు. అందరికీ సమాన అవకాశాలు, న్యాయం లభిస్తాయి. అధికారం అంటే పాలించడం కాదు.. ప్రజా సంక్షేమాన్ని చేకూర్చడం.. ఇదే శ్రీరాముడి ఆదర్శం" అని మోదీ తెలిపారు.దేశ ప్రయోజనాల కోసం అన్ని సంస్థలు, రాజకీయ పార్టీలు ఏకం కావాలని, శత్రువులపై కలిసి పోరాడాలని ఈ సందర్భంగా ప్రధాని పిలుపునిచ్చారు. ఎదురయ్యే సంక్షోభం ఎంత పెద్దదైనా లేదా ఎంత కష్టమైనదైనా సరే.. ఎవరూ ఇతరులపై ఆధారపడి కూర్చోకుండా తమ సొంత శక్తిని గుర్తుంచుకోవాలన్నారు. సంకల్పాన్ని శక్తిగా మార్చుకొని కఠోర శ్రమతో పరిష్కార మార్గాలు కనుగొనాలని సూచించారు.

# వాయు కాలుష్యం ఎఫెక్ట్..
# మళ్లీ ఆంక్షల చట్రంలోకి దిల్లీ!

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం మళ్లీ పడగ విప్పుతోంది. స్థానికంగా వాయు నాణ్యత సూచీ దిగజారడంతో 'సెంట్రల్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఈ సీజన్‌లో తొలిసారి ఆంక్షలు విధించింది. దిల్లీ - ఎన్‌సీఆర్ పరిధిలో 'గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-1 నిబంధనలను తక్షణమే అమల్లోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు సీఏక్యూఎం ఛైర్‌పర్సన్ రాజేశ్ వర్మ అధ్యక్షతన దిల్లీ ఉన్నతాధికారులు, పలు ప్రభుత్వ ఏజెన్సీలతో సమక్షా సమావేశం జరిగింది. నగరంలో వాయు కాలుష్య సమస్యలను సమీక్షించడంతో పాటు రాబోయే రోజుల్లో కాలుష్య నివారణ చర్యల్ని బలోపేతం చేయడంపై చర్చించారు.

దిల్లీలో ఈ నెల 20న వాయు నాణ్యత సూచీ 179గా (మధ్యస్థ కేటగిరీ) నమోదు కాగా.. బుధవారం మధ్యాహ్నం 2గంటలకు 244 (పూర్ కేటగిరీ)కి ఒక్కసారిగా పెరిగిందని సీఏక్యూఎం ఓ ప్రకటనలో పేర్కొంది. రాబోయే రోజుల్లో వాయు నాణ్యత సూచీ 'పూర్' కేటగిరీలోనే ఉంటుందని భారత వాతావరణ శాఖ, ఇతర సంస్థలు అంచనా వేసినట్లు తెలిపింది. వాయు నాణ్యత మరింతగా క్షీణించకుండా నిరోధించేందుకు జీఆర్ఏపీ-1 నిబంధనలను వెంటనే అమలు చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గ్రాప్-1 కింద హోటళ్లు, రెస్టారంట్లలో ఇంధనంగా బొగ్గు, వంట చెరకు వినియోగం నిషేధం, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే డీజిల్ జనరేటర్ల వాడకానికి అనుమతించడం వంటి ఆంక్షలను అమలు చేస్తున్నట్లు పేర్కొంది.

# అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను కోల్పోయిన అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోషామహల్ పరేడ్ మైదానంలో బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. అమరవీరుల స్థూపం వద్ద డీజీపీ సీవీ ఆనంద్‌తో కలిసి సీఎం నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. సమాజం కోసం ప్రాణాలర్పించిన వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత అని సీఎం అన్నారు. ఈ ఏడాది 155 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోవటం బాధాకరమన్నారు. శాంతిభద్రతలు బాగుంటేనే రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. కొత్త సవాళ్లకు అనుగుణంగా పోలీసుశాఖ మార్పులు చేసుకుంటోందని చెప్పారు.

2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలు భర్తీ

"పోలీసు శాఖను బలోపేతం చేసేందుకు మా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 4,773 కానిస్టేబుల్ సహా మొత్తం 7,437 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చాం. 2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలను విడతల వారీగా భర్తీ చేస్తాం. 112 మంది డీఎస్పీలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ చేశాం. ఈ శాఖలో ఎక్స్‌గ్రేషియాను హోదాను బట్టి రూ.కోటికి పైగా పెంచాం. దేశానికి సేవ చేసిన వారిని గుర్తించడంతో పాటు వారి కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. పోలీసు ఉద్యోగుల పిల్లల కోసం ప్రత్యేకంగా అంతర్జాతీయ స్థాయిలో స్కూల్‌ను ఏర్పాటు చేశాం. హోంగార్డుల కుటుంబాలకు వైద్య భద్రత కల్పించే చర్యలు చేపట్టాం. పోలీసు శాఖలో టెక్నాలజీ ఎంత పెరిగినా మానవీయ దృక్పథం తగ్గకూడదు.

రాష్ట్ర యువత మత్తుకు బానిసలు కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. డ్రగ్స్ కట్టడిలో రాష్ట్ర పోలీసుశాఖ పనితీరు బాగుంది. ఉత్తమ పనితీరుతో జాతీయ స్థాయిలో తొలిస్థానం దక్కించుకుంది. ఆహార కల్తీ కట్టడికి ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంది.

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
నిజం చాగదు - వార్త ఆగదు



# మట్టి నుంచి ఎదిగిన మాస్ లీడర్ నీలం మధు.. తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త బీసీ గళం!

**హైదరాబాద్, అక్టోబర్ 22 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**

తెలంగాణ రాజకీయాల్లో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఎదుగుతున్న యువ నాయకుల్లో నీలం మధు ముదిరాజ్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారు. సర్పంచ్ స్థాయి నుంచి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, నిరంతర ప్రజాసేవ, అంకితభావంతో రాజకీయంగా ఎదిగిన ఆయన పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గంలో బలమైన పోటీదారుగా నిలవడంతో పాటు, మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి రెండో స్థానంలో నిలవడం ద్వారా తన రాజకీయ బలాన్ని చాటుకున్నారు. సమర్థతతో పాటు సహృదయత, నీతి, నిజాయితీ, సేవా గుణం కలిగిన నాయకత్వం ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించగలదని సామాజిక రాజకీయ విశ్లేషకులు నరేందర్ ఆమూరి అభిప్రాయపడ్డారు. అధికారంలో ఉన్నా లేకపోయినా పేద ప్రజల కష్టాల్లో తోడుగా నిలవడం, వివాహాలు, వైద్య ఖర్చులు వంటి అవసరాల్లో ఆర్థిక సహాయం అందించడం ద్వారా నీలం మధు ప్రజాసేవకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమైనప్పటికీ, హుందాతనం, సంయమనం, ప్రజలతో సత్సంబంధాలు నాయకుడి ఎదుగుదలకు దోహదపడతాయని విశ్లేషించారు. ముదిరాజ్ సామాజిక వర్గం ఆయనకు బలమైన పునాది అయినప్పటికీ, భవిష్యత్తులో రాష్ట్రస్థాయి నాయకుడిగా మరింత ఎదగాలంటే అన్ని వర్గాల






ప్రజల ఆదరణ పొందడం కీలకమని సూచించారు. యాదవ, గౌడ, పద్మశాలి, నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ తదితర బీసీ వర్గాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల సమస్యలపై కూడా స్పష్టమైన వైఖరితో ముందుకు సాగాలని, బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. అలాగే రైతుల సాగునీటి సమస్యలు, పంటల కొనుగోళ్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, పోటీ పరీక్షల సమస్యలపై నిరంతరం గళమెత్తడం ద్వారా ప్రజల్లో మరింత విశ్వాసాన్ని సంపాదించుకోవచ్చని అభిప్రాయపడ్డారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల సమస్యలు, హక్కుల పరిరక్షణకు అండగా నిలిస్తే కార్మిక వర్గంలోనూ బలమైన నాయకుడిగా ఎదిగే అవకాశాలున్నాయని విశ్లేషించారు. ఇప్పటివరకు నిర్వహించిన సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, ఉచిత వైద్య శిబిరాలు, పేద విద్యార్థులకు విద్యా సహాయం, స్కాలర్‌షిప్‌లు అందించే కార్యక్రమాలను వ్యవస్థీకృతంగా కొనసాగించాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో పర్యటనలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విధానాలపై తన అభిప్రాయాలను సామాజిక మాధ్యమాల ద్వారా యువతకు చేరువ చేయడం కూడా రాజకీయ ఎదుగుదలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. రాజకీయాల్లో పదవులు, పలుకుబడి మాత్రమే కాకుండా ప్రజల పట్ల బాధ్యత, సేవా దృక్పథం, నైతిక విలువలు నాయకుడి స్థాయిని నిర్ణయిస్తాయని నరేందర్ ఆమూరి విశ్లేషించారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిగా ఎదుగుతూనే, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిలబడి, రైతులు, కార్మికులు, యువత, మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే నీలం మధు ముదిరాజ్ తెలంగాణ రాజకీయాల్లో మరింత విస్తృతమైన గుర్తింపు పొందే అవకాశాలున్నాయని అభిప్రాయపడ్డారు. సమర్థత, సహృదయత, నీతి, నిజాయితీ, ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగడం ద్వారా ఆయన భవిష్యత్తులో రాష్ట్రస్థాయి నాయకత్వంలో కీలక పాత్ర పోషించగలరని సామాజిక రాజకీయ విశ్లేషకులు నరేందర్ ఆమూరి పేర్కొన్నారు.

# తుల్జాపూర్ వైపు భక్తుల అడుగులు.. భవానీమాత నామస్మరణతో మార్మోగుతున్న రహదారులు!

**రాయికోడ్, అక్టోబర్ 21 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పరిధిలోని కర్చల్, రాయిపల్లి గ్రామాలకు చెందిన భక్తులు మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవానీమాత ఆలయానికి కాలినడకన పాదయాత్ర చేపట్టారు. సుమారు 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న అమ్మవారి క్షేత్రానికి చేరుకునేందుకు ఎండను సైతం లెక్కచేయకుండా వృద్ధులు, చిన్నపిల్లలు సహా భక్తులు భక్తిశ్రద్ధలతో ముందుకు సాగుతున్నారు. పాదయాత్ర మార్గంలో భక్తుల నోట భవానీమాత నామస్మరణ మార్మోగుతుండగా, రహదారులన్నీ భక్తుల రాకతో సందడిగా మారుతున్నాయి. ఆకలి, దాహం, అలసటను అధిగమిస్తూ వందల కిలోమీటర్ల దూరం నడుస్తున్న భక్తులకు మార్గమధ్యంలో స్వచ్ఛంద సేవకులు అండగా



నిలుస్తున్నారు. పాదయాత్రలో అలసిపోయిన వారికి వైద్యసేవలు అందించేందుకు అటవీ ప్రాంతంతో పాటు మార్గమధ్యంలో సుమారు 15 చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరాల ద్వారా కాళ్ల నొప్పులు, ఒంటినొప్పులు, కాళ్లకు బొబ్బలు ఏర్పడిన భక్తులకు అవసరమైన మందులు అందిస్తూ సేవలందిస్తున్నారు. పాదయాత్రికుల ఆకలి తీర్చేందుకు స్వచ్ఛంద సేవకులు ఉచిత భోజన ఏర్పాట్లు చేయడంతో పాటు, దాహార్తిని తీర్చేందుకు మార్గమధ్యంలో నిరంతరం మంచినీటిని సరఫరా చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటంపై పాదయాత్రికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది మంది భవానీమాత భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తుల్జాపూర్ వైపు పాదయాత్రగా తరలివెళ్తుండగా, పౌర్ణమి నాటికి క్షేత్రానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలని భక్తులు సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. భక్తి, విశ్వాసం, సేవాభావంతో కొనసాగుతున్న ఈ పాదయాత్ర ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**సూర్యాపేట, అక్టోబర్ 22 (సందేశం టైమ్స్ జిల్లా కోఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి):**

ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తొలిసారిగా బరిలో నిలుస్తున్న డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను పట్టభద్రులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కుందూరు దేవేందర్ రెడ్డి కోరారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీకే గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ వ్యవస్థాపకురాలు కవిత ఆదేశాల మేరకు రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసి అధికారమే లక్ష్యంగా పంచజన్య అంశాలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. సూర్యాపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



విద్యుత్ కోతలను నివారించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. తమ పార్టీ ఉచిత విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున అభ్యర్థులను బరిలో నిలిపి విజయమే లక్ష్యంగా పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఉమారాణి, కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్ నాయక్, జిల్లా నాయకులు దండ శేఖర్ రెడ్డి, కారింగుల శ్రీనివాస్ గౌడ్, సుంకర లింగారెడ్డి, సైదిరెడ్డి, నాగమణి, ఉప్పలాచారి, ధరావత్ కృష్ణ నాయక్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి చందు గౌడ్, యల్లేశ్వరరావు, ఉపేందర్ తదితరులు

# యూ-టర్న్ తీసుకుంటుండగా కారు ఢీకొని యువకుడు మృతి

- ఆల్మాయిపేట దర్గా సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం.. గ్రామంలో విషాదం

**అందోల్, అక్టోబర్ 22 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**






జాతీయ రహదారి చీ-161పై ఆల్మాయిపేట దర్గా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆల్మాయిపేటకు చెందిన రాయిని శ్రీకాంత్ అనే యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. ఎర్రారం గ్రామానికి చెందిన చాకలి కరుణాకర్ స్విఫ్ట్ కారులో వెళ్తుండగా, ఆల్మాయిపేటకు చెందిన రాయిని శ్రీకాంత్ పల్సర్ ద్విచక్ర వాహనంపై యూ-టర్న్ తీసుకుంటున్న సమయంలో కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీకాంత్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే మృతి చెందాడు. ఈ ఘటనతో ఆల్మాయిపేట గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# జోగిపేటలో భారీ చోరీ

**గోడకు కన్నం వేసి 40 బియ్యం బస్తాల అపహరణ.. నిందితుల కోసం పోలీసుల గాలింపు**



**అందోల్, అక్టోబర్ 22 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**

సంగారెడ్డి జిల్లా అందోల్ మండలంలోని జోగిపేట పట్టణంలో భారీ చోరీ ఘటన చోటుచేసుకుంది. దుండగులు ఓ బియ్యం దుకాణం గోడకు కన్నం వేసి సుమారు 40 బియ్యం బస్తాలను అపహరించారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై స్నేహ చికెన్ సెంటర్ పక్కన ఉన్న బచ్చు ఆనంద్‌కు చెందిన ధాన్యం, బియ్యం దుకాణంలో అర్ధరాత్రి సమయంలో ఈ చోరీ జరిగినట్లు సమాచారం. ఉదయం దుకాణాన్ని తెరిచిన యజమాని బియ్యం బస్తాలు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న జోగిపేట పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, చోరీకి పాల్పడిన వారిని త్వరలోనే పట్టుకునేందుకు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

# మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రతాప్ రమేష్ జోషికి దసరా శుభాకాంక్షలు



**వట్పల్లి, అక్టోబర్ 21 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**

దసరా పండుగను పురస్కరించుకుని వట్పల్లి మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రతాప్ రమేష్ జోషిని దరఖాస్తుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ తో పాటు పెద్దన్న, అశోక్ గౌడ్, సుధాకర్ సార్ కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకుని విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పండుగ సంతోషాలను పరస్పరం పంచుకుంటూ దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు.

# నాగులవంచలో పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాల పంపిణీ



చింతకాని, అక్టోబర్ 22(సందేశం టైమ్స్ ప్రతినిధి):

దసరా పండుగను పురస్కరించుకుని ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామ పంచాయతీ సిబ్బందికి కాంగ్రెస్ జోనల్ కమిటీ నాయకులు ఆలస్యం బసవయ్య తన మనవడు శ్రేయన్స్ కార్తీ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. పండుగ వేళ పంచాయతీ సిబ్బందిని గుర్తించి వస్త్రాలు అందజేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, ఉపసర్పంచ్ అంబటి శరత్ కుమార్, వార్డు సభ్యులు గువ్వల వీరదాసు, చెట్టిపోగు నరేష్, గంధం ఇందిరా, అన్నేపోగు రవి, గురజాల జయశంకర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, కాంగ్రెస్ నాయకులు నారగాని శ్రీనివాసరావు, అంబాల వెంకన్న, ఆలస్యం కృష్ణకాంత్, మల్లెల వెంకన్న, కంభం శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో దేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలి

**పోలీసుల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.. డీజేలకు అనుమతి లేదు:**

**చింతకాని ఎస్ఐ జి. నరేష్**

చింతకాని, అక్టోబర్ 20 (సందేశం టైమ్స్ ప్రతినిధి):




దేవి నవరాత్రి ఉత్సవాలు, అమ్మవారి నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. నరేష్ సూచించారు. నిమజ్జనాల సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని, నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే వాటిని సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాల నిర్వహణలో పోలీసుల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరించకూడదని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాల సమయంలో ఎవరైనా అల్లర్లు సృష్టించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భక్తులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసులకు సహకరించి దేవి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ జి. నరేష్ కోరారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి



మెదక్, అక్టోబర్ 22 (సందేశం టైమ్స్ ప్రతినిధి):

దేశ ప్రజల రక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం మెదక్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావుతో కలిసి ఆమె అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది సేవలు, వారి త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులకు గిఫ్ట్ ప్యాక్‌లను అందజేశారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**- సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్.. విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు**






సంగారెడ్డి, అక్టోబర్ 21
(సందేశం టైమ్స్ ప్రతినిధి):

శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్‌తో కలిసి అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిరంతరం నిమగ్నమై ఉంటారని, విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ప్రాణాలను సైతం పణంగా పెట్టి ధైర్యంగా ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన జంగయ్య (సిర్గాపూర్ పోలీస్ స్టేషన్), ఎల్లయ్య (సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్), సత్యనారాయణ (జిన్నారం పోలీస్ స్టేషన్), సురేష్ (కంగ్టి పోలీస్ స్టేషన్) ప్రజల రక్షణ కోసం చేసిన త్యాగాలు, ప్రదర్శించిన ధైర్యసాహసాలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పది మంది పోలీసు సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రాంతంలో గతంలో నక్సలిజం ప్రభావం తీవ్రంగా ఉన్న సమయంలో అనేకమంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన జంగయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, సురేష్ చేసిన ప్రాణత్యాగాలు పోలీసు శాఖకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన 154 మంది పోలీసు సిబ్బందిని స్మరించుకోవడం మనందరి బాధ్యతని, వారిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నలుగురు పోలీసు సిబ్బంది ఉన్నారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అంతర్గత భద్రత, ప్రభుత్వ ఆస్తుల రక్షణతో పాటు ప్రజల్లో భద్రతాభావాన్ని కల్పించడంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రథమ కర్తవ్యమని, అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ప్రజల రక్షణకు అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్‌లో నామినేటెడ్ పదవులు కార్యకర్తలకా.. నేతల అనుచరులకా?

**నరేందర్ ఆమూరి సామాజిక రాజకీయ విశ్లేషకులు**



(సందేశం టైమ్స్ ప్రతినిధి):

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీపై కసరత్తు వేగవంతం చేస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లో ఆశలు, ఆకాంక్షలతో పాటు తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పదేళ్లపాటు ప్రతిపక్షంలో ఉండి, కేసులు, నిర్బంధాలను ఎదుర్కొంటూ పార్టీ జెండాను మోసిన సాధారణ కార్యకర్తలకు గుర్తింపు దక్కుతుందా? లేక మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతల అనుచరులకే పదవుల్లో పెద్దపీట వేస్తారా? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. దీర్ఘకాలంగా పార్టీ కోసం శ్రమించిన క్షేత్రస్థాయి కార్యకర్తలకు 60 నుంచి 80 శాతం వరకు నామినేటెడ్ పదవులు కేటాయిస్తామని నాయకత్వం పలు సందర్భాల్లో ప్రకటించినప్పటికీ, స్పష్టమైన విధివిధానాలు లేకపోవడంతో ఈ హామీలు ఆచరణలో ఎంతవరకు అమలవుతాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నేతల సిఫార్సులకే ప్రాధాన్యత దక్కితే బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసిన కార్యకర్తలు తీవ్ర నిరాశకు గురయ్యే అవకాశం ఉంది. నాయకుల పలుకుబడిని కాకుండా వారి సేవా చరిత్ర, ప్రజల్లో ఆదరణ, పార్టీ పట్ల నిబద్ధత, బాధ్యతలను సమర్థంగా నిర్వహించే సామర్థ్యాన్ని ప్రామాణికంగా తీసుకుని పదవులు కేటాయించాలని రాజకీయ విశ్లేషకులు నరేందర్ ఆమూరి అభిప్రాయపడ్డారు. మరోవైపు నామినేటెడ్ పదవుల భర్తీలో సామాజిక న్యాయం, ప్రాంతీయ సమతుల్యతకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతో పాటు మహిళలకు కేవలం నామమాత్రపు పదవులకే పరిమితం చేయకుండా, విధానపరమైన నిర్ణయాలు తీసుకునే కీలక కార్పొరేషన్లలో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. కొన్ని జిల్లాలకే పదవులు పరిమితం కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమాన అవకాశాలు కల్పించాలని, పునర్నియామకాల విషయంలో గతంలో పదవులు నిర్వహించిన వారి పనితీరు, ప్రజలకు అందించిన సేవలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. అర్హుల ఎంపికలో పారదర్శకత లోపిస్తే పైరవీలు, రాజకీయ సిఫార్సులు, పార్టీ అంతర్గత అసంతృప్తికి తావు ఏర్పడుతుందని, నామినేటెడ్ పదవులు నేతల రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారకుండా ప్రజాసేవకు వేదికలుగా నిలవాలని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం, అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా చూడడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించగల వారికి అవకాశాలు కల్పించాలన్నారు. కొద్దిమంది చేతుల్లోనే పదవులు కేంద్రీకృతం కాకుండా పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలకు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు అధికారంలో సముచిత భాగస్వామ్యం కల్పించినప్పుడే ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత పెరుగుతుందని, పార్టీ సంస్థాగత పునాదులు మరింత బలపడతాయని సామాజిక రాజకీయ విశ్లేషకులు నరేందర్ ఆమూరి పేర్కొన్నారు.

# మన్నె కుటుంబ సభ్యులకు ఘన సన్మానం

**- విజయదశమి సందర్భంగా సంప్రదాయాలకు గౌరవం.. మాజీ ఎంపీటీసీ తమ్మన్నగారి సంగన్న**



వట్పల్లి, అక్టోబర్ 22 సందేశం టైమ్స్ :

సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం మర్వెల్లి గ్రామంలో విజయదశమి పండుగను పురస్కరించుకొని తరతరాలుగా ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయాలను గౌరవిస్తూ మన్నె కుటుంబ సభ్యులను మాజీ ఎంపీటీసీ తమ్మన్నగారి సంగన్న ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మన్నె జగదీశ్వర్, మాణిక్యం, వీరేష్, మన్నె ఆంజనేయులు తదితర కుటుంబ సభ్యులను సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తమ్మన్నగారి సంగన్న మాట్లాడుతూ విజయదశమి పండుగకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో ఎంతో విశిష్టమైన స్థానం ఉందని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమిని జరుపుకుంటామని, శ్రీరాముడు రావణాసురుడిపై విజయం సాధించిన సందర్భాన్ని, దుర్గాదేవి మహిషాసురుడిని సంహరించిన విజయాన్ని స్మరించుకుంటూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటామని వివరించారు. దసరా పండుగ ప్రజల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం, ఐకమత్యం, ధర్మబద్ధమైన జీవన విధానాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. పండుగలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒకచోట చేరి ఆప్యాయతలను పంచుకోవడానికి, పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార సంప్రదాయాలను భావితరాలకు అందించడానికి దోహదపడతాయని అన్నారు. గ్రామాల్లో తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, పెద్దలను గౌరవిస్తూ వారి ఆశీర్వాదాలు తీసుకోవడం మన సంస్కృతిలో భాగమని తెలిపారు. విజయదశమి పర్వదినం ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ పరస్పర ప్రేమాభిమానాలతో, సోదరభావంతో కలిసిమెలిసి జీవిస్తూ గ్రామాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మన్నె కుటుంబ సభ్యులకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కొనసాగించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ ఎంపీటీసీ తమ్మన్నగారి సంగన్న సూచించారు.

PRGI - TGTEL/25/A0348
జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
నిజం చాగదు - వార చాగదు
Published by తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్



# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**- వారి సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకం..**

**ప్రజలకు నిబద్ధతతో సేవ చేయడమే నిజమైన నివాళి**





**సూర్యాపేట, అక్టోబర్ 21 (సందేశం టైమ్స్ జిల్లా కోఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి):**

ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం, పోలీసు ఫ్లాగ్ డే సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా ప్రాణత్యాగం చేసిన 154 మంది పోలీసు అమరవీరుల పేర్లను అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి స్మరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కేవలం గతంలో ప్రాణత్యాగం చేసిన పోలీసు వీరులను గుర్తుచేసుకునే రోజు మాత్రమే కాదని, వారి త్యాగాల నుంచి స్ఫూర్తి పొంది ప్రజలకు మరింత నిబద్ధతతో సేవలు అందించాలని ప్రతిజ్ఞ చేసే రోజని పేర్కొన్నారు. ప్రజలు తమ కుటుంబాలతో ప్రశాంతంగా జీవించేందుకు, మహిళలు, పిల్లలు, వృద్ధులు భయం లేకుండా ఉండేందుకు పోలీసు సిబ్బంది నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. పోలీసు ఉద్యోగం కేవలం వృత్తి మాత్రమే కాదని, బాధ్యత, నిబద్ధత, సేవాభావంతో కూడిన పవిత్రమైన విధి అని అన్నారు. పోలీసు యూనిఫాం ప్రజలు పోలీసు శాఖపై ఉంచిన నమ్మకానికి, గౌరవానికి ప్రతీక అని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యత అని స్పష్టం చేశారు.

**సూర్యాపేట గడ్డపై ప్రాణత్యాగం చేసిన పోలీసు వీరులు**

సూర్యాపేట జిల్లాలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాలను ఎస్పీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌పై నక్సల్స్ జరిపిన దాడిలో హెడ్ కానిస్టేబుల్ బడే సాహెబ్ అమరుడయ్యారని తెలిపారు. సూర్యాపేట పట్టణంలోని హైటెక్ బస్టాండ్ వద్ద 2015 ఏప్రిల్ 2న వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో కానిస్టేబుల్ ఎం. లింగయ్య, హోంగార్డు కె. మహేష్ ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. నాగారం పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో కారు ఢీకొనడంతో కానిస్టేబుల్ శీలం కమలాకర్ అమరుడయ్యారని గుర్తుచేశారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు వీరుల త్యాగాలు పోలీసు శాఖకు, వారి కుటుంబాలకు తీరని లోటని అన్నారు.

**అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం**

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాలు ఎదుర్కొనే బాధను మాటల్లో వర్ణించలేమని ఎస్పీ పేర్కొన్నారు. ఒక కుటుంబం తన ఆత్మీయుడిని, ఒక భార్య తన జీవిత భాగస్వామిని, ఒక తల్లి తన బిడ్డను, ఒక చిన్నారి తన తండ్రిని కోల్పోవడం ఎంతో బాధాకరమని అన్నారు. అమరవీరుల కుటుంబాల సంక్షేమాన్ని పరిరక్షించడం, వారి పిల్లల భవిష్యత్తుకు అండగా నిలవడం పోలీసు శాఖ బాధ్యత అని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ గౌరవప్రదమైన జీవితం కొనసాగించేందుకు అవసరమైన సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి**

పోలీసు అమరవీరులకు నిజమైన నివాళి పుష్పగుచ్ఛాలు సమర్పించడంతోనే పూర్తికాదని, విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా, మానవీయ దృక్పథంతో నిర్వహించడమే నిజమైన నివాళి అని ఎస్పీ స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కల్పించాలని, మహిళలు, పిల్లలు, వృద్ధులు, బలహీన వర్గాలకు భరోసా ఇవ్వాలని సూచించారు. నేరస్తుల పట్ల చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిస్తూనే, అమాయక ప్రజల పట్ల గౌరవం, సహానుభూతితో మెలగాలని తెలిపారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరిస్తూ, బాధితులకు అండగా నిలుస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌ను కొనసాగించాలని అధికారులకు సూచించారు.

**సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు**

ప్రస్తుత కాలంలో నేరాల స్వరూపం మారుతున్న నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకుంటూ సైబర్ నేరాలను అరికట్టాలని ఎస్పీ సూచించారు. సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ బాధితులకు తక్షణ సహాయం అందించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు. యువతను మాదకద్రవ్యాల ముప్పు నుంచి కాపాడేందుకు సమష్టిగా కృషి చేయాలని, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు. పోలీసు అమరవీరుల ధైర్యం, కర్తవ్యనిష్ఠ, సేవాభావం నేటి పోలీసు సిబ్బందికి మార్గదర్శకంగా నిలుస్తాయని ఎస్పీ తెలిపారు. అమరవీరుల త్యాగాలు వృథా కానివ్వకుండా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ చట్టాన్ని గౌరవించాలని, న్యాయాన్ని పరిరక్షిస్తూ ప్రజాసేవలో ముందుండాలని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ తరఫున విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన ప్రతి పోలీసు వీరుడికి హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ జానయ్య స్మృతి పరేడ్‌కు పరేడ్ కమాండర్‌గా వ్యవహరించగా, ఆర్మ్డ్ డీఎస్పీ నరసింహాచారి కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డీఎస్పీలు ప్రసన్న కుమార్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహాచారి, ఇన్‌స్పెక్టర్లు రామారావు, శివకుమార్, వెంకటయ్య, నాగేశ్వరరావు, ఉపేందర్ రావు, చరమందరాజు, ప్రతాపలింగం, రామకృష్ణ రెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, జానయ్య, నారాయణ రాజు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, పోలీసు అధికారులు, పోలీసు సంఘం అధ్యక్షుడు రమేష్, కార్యదర్శి కిరణ్, ఇతర శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, పౌరులు పాల్గొన్నారు.

# 2028 నాటికి పోలీసుశాఖలో అన్ని ఖాళీలు భర్తీ చేస్తాం: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 22 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**

పోలీసు అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉంటేనే అభివృద్ధి వేగంగా ముందుకు సాగుతుందని, సమాజ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గోషామహల్‌లో నిర్వహించిన పోలీసు స్మారక పరేడ్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరై అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది 155 మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. మారుతున్న పరిస్థితులు, కొత్త సవాళ్లకు అనుగుణంగా పోలీసుశాఖ ఎప్పటికప్పుడు మార్పులు చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తోందని కొనియాడారు. పోలీసుశాఖను మరింత బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, 4,773 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడంతో పాటు మొత్తం 7,437 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన ఖాళీలను కూడా విడతలవారీగా భర్తీ చేసి 2028 నాటికి పోలీసుశాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. 112 మంది డీఎస్పీలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నియమించినట్లు వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బందికి అందించే ఎక్స్‌గ్రేషియాను వారి హోదా ఆధారంగా రూ.కోటికి పైగా పెంచినట్లు తెలిపారు. దేశానికి సేవలందించిన పోలీసు అమరవీరులను గుర్తించడంతో పాటు వారి కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగుల పిల్లల కోసం అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ప్రత్యేక పోలీసు పాఠశాలను ఏర్పాటు చేసినట్లు పునరుద్ఘాటించారు. యువత మాదకద్రవ్యాలకు బానిసలవడం ఆందోళనకరమని, డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి తెలిపారు. మాదకద్రవ్యాల కట్టడిలో తెలంగాణ పోలీసుశాఖ పనితీరు ప్రశంసనీయంగా ఉందని, ఉత్తమ పనితీరులో రాష్ట్ర పోలీసుశాఖ జాతీయ స్థాయిలో తొలి స్థానం సాధించిందని పేర్కొన్నారు. ఆహార కల్తీని అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు చేపట్టిందని, టీజీ సేఫ్ ద్వారా కల్తీకి పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్లకు బాధ్యతలు అప్పగించడం సాహసోపేతమైన నిర్ణయమని పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే నేరస్తులతో స్నేహపూర్వకంగా ఉండటం కాదని, బాధితులు, సామాన్యులు, అమాయక ప్రజల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించడమేనని సీఎం స్పష్టం చేశారు. నేరస్తులు, భూకబ్జాదారులు, మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారాలకు పాల్పడేవారి పట్ల చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులకు సూచించారు. పోలీసు అమరవీరుల త్యాగాలను గౌరవిస్తూ వారి ఆశయాలను కొనసాగించాలని, ప్రజలకు భద్రత కల్పిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అమరవీరుల కుటుంబాల సంక్షేమాన్ని పరిరక్షిస్తూ, ప్రజల భద్రతకు భరోసా కల్పించి సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



# యాసిడ్ తాగి యువకుడి మృతి

**నర్సాపూర్, అక్టోబర్ 22 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**



మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన ఉప్పలపు సాయికిరణ్ (26) యాసిడ్ తాగి మృతి చెందాడు. మృతుడి తల్లి బాలమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నర్సాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం, అక్టోబర్ 20న దసరా సందర్భంగా జమ్మి కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా కల్లు దుకాణం వద్ద బోయిన మహేష్‌తో సాయికిరణ్‌కు గొడవ జరిగింది. ఈ ఘటనలో అతడి తలకు గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు తలకు నాలుగు కుట్లు వేశారు. అనంతరం గొడవ విషయమై గ్రామ పెద్దలను ఆశ్రయించిన సాయికిరణ్‌కు మరుసటి రోజు మాట్లాడతామని వారు చెప్పినట్లు సమాచారం. దీంతో మనస్తాపానికి గురైన అతడు బుధవారం ఉదయం బాత్రూంలో యాసిడ్ తాగినట్లు తల్లికి తెలిపాడు. కుటుంబ సభ్యులు వైద్యుడిని పిలిపించేలోపే మధ్యాహ్నం 12.30 గంటలకు మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నర్సాపూర్ ఎస్‌హెచ్‌ఓ ఏ. రంజిత్ కుమార్ ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

# అలయ్-బలయ్ వేడుకల్లో ఎమ్మెల్యేను కలిసిన వై. పండరి, బైండ్ల కృష్ణ



**నారాయణఖేడ్, అక్టోబర్ 22 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో నిర్వహించిన అలయ్-బలయ్ వేడుకల్లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ వై. పండరి, జిల్లా అధ్యక్షుడు బైండ్ల కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల సుధాకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అలయ్-బలయ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే అలయ్-బలయ్ వేడుకలు కులమతాలకు అతీతంగా ప్రేమాభిమానాలు, సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తాయని పలువురు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో పరస్పర స్నేహభావాన్ని బలోపేతం చేస్తూ ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు.

# రాంసాన్‌పల్లిలో ఘనంగా దుర్గామాత నిమజ్జన వేడుకలు

**డీజే పాటలు, కోలాటాలు, పోతరాజు విన్యాసాలతో సందడి**

**అందోల్, అక్టోబర్ 22 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**



సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం రాంసాన్‌పల్లి గ్రామంలో శ్రీ దుర్గామాత నిమజ్జన వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గామాతకు భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా వీడ్కోలు పలికారు. నిమజ్జన ఊరేగింపులో డీజే పాటలు, కోలాటాలు, భక్తుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోతరాజు విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. యువకులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని వేడుకల్లో సందడి చేశారు. అమ్మవారి నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో గ్రామం మార్మోగింది. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దుర్గామాతకు ఘనంగా వీడ్కోలు పలికారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా వర్ధిల్లాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. భక్తి, ఆధ్యాత్మికత, సంప్రదాయాల సమ్మేళనంగా నిమజ్జన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

PRGI - TGTEL/25/A0348
జాతీయ తెలుగు దినపత్రిక
Published by
సందేశం టైమ్స్
నిజం చదవండి - వార చదవండి
22-10-2026

# రాష్ట్రస్థాయి బాధ్యతలు.. గద్వాల రాజకీయాల్లో సరిత తిరుపతయ్య ముద్ర!

**- ప్రజా సమస్యలపై నిరంతర పోరాటమే లక్ష్యం..**
**క్షేత్రస్థాయిలో ప్రజలతో అనుబంధం**
**- సామాజిక, రాజకీయ విశ్లేషకుడు నరేంద్ర ఆమూరి**



**గద్వాల అక్టోబర్ 22(సందేశం టైమ్స్):**

దక్షిణ తెలంగాణ రాజకీయాల్లో గద్వాల నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడి రాజకీయ పరిణామాలు, సామాజిక సమీకరణాలు ఎప్పటికప్పుడు చర్చనీయాంశాలవుతున్నాయి. ఈ నేపథ్యంలో కురువ సరిత తిరుపతయ్య రాజకీయ ప్రస్థానం, రాష్ట్రస్థాయిలో ఆమె నిర్వహిస్తున్న బాధ్యతలు, గద్వాల నియోజకవర్గ ప్రజలతో కొనసాగిస్తున్న అనుబంధంపై సామాజిక, రాజకీయ విశ్లేషకుడు నరేంద్ర ఆమూరి తన విశ్లేషణను వెల్లడించారు. గద్వాల రాజకీయాల్లో సంప్రదాయ ఆధిపత్యాలు, కుటుంబ రాజకీయాల ప్రభావం ఉన్నప్పటికీ, ప్రజా సమస్యలపై స్పందిస్తూ క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేసే నాయకత్వానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన రాజకీయ పరిణామాలు, ఫలితాలతో సంబంధం లేకుండా ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం నాయకత్వానికి ముఖ్యమైన లక్షణమని పేర్కొన్నారు. గతంలో జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా పనిచేసిన అనుభవం సరిత తిరుపతయ్య రాజకీయ ప్రస్థానంలో కీలకమని వివరించారు. ప్రస్తుతం తెలంగాణ గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్‌గా ఆమె నిర్వహిస్తున్న బాధ్యతల నేపథ్యంలో పశు పోషకుల సంక్షేమం, గొర్రెలు, మేకల పెంపకంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధి, వెనుకబడిన వర్గాల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఉంటుందని విశ్లేషించారు. రాష్ట్రస్థాయి బాధ్యతలు నిర్వహిస్తూనే గద్వాల నియోజకవర్గ ప్రజల సమస్యలపై దృష్టి సారించడం, కార్యకర్తలతో సమన్వయం కొనసాగించడం రాజకీయంగా కీలకమని పేర్కొన్నారు. మహిళా నాయకత్వానికి ప్రాధాన్యం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించడం నాయకులకు అవసరమని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనారిటీలకు రాజకీయ, సామాజిక రంగాల్లో సముచిత అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్రజల జీవనోపాధి, సంక్షేమం, ఆత్మగౌరవం వంటి అంశాలపై దృష్టి సారించే నాయకత్వం సమాజంలో సానుకూల చర్చకు దారితీస్తుందని పేర్కొన్నారు. మొత్తంగా సరిత తిరుపతయ్య రాజకీయ ప్రస్థానాన్ని రాష్ట్రస్థాయి బాధ్యతలు, గద్వాల నియోజకవర్గంతో ఆమెకున్న అనుబంధం, ప్రజా సమస్యలపై స్పందించే తీరు వంటి అంశాల ఆధారంగా విశ్లేషించాల్సిన అవసరం ఉందని సామాజిక, రాజకీయ విశ్లేషకుడు నరేంద్ర ఆమూరి అభిప్రాయపడ్డారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**- అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**





**మెదక్, అక్టోబర్ 22**
**(సందేశం టైమ్స్ ప్రతినిధి):**

ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పాల్గొని అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలపాటు మౌనం పాటించి అమరవీరుల సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, దేశ ప్రజల భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రకృతి వైపరీత్యాలు, విపత్కర పరిస్థితుల్లో పోలీసులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ సైబర్ నేరాల నియంత్రణకు, ప్రజల భద్రతకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 14 మంది పోలీసులు సంఘవిద్రోహ శక్తుల చేతుల్లో ప్రాణత్యాగం చేశారని తెలిపారు. వారి త్యాగాల ఫలితంగానే ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించగలుగుతున్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులకు గిఫ్ట్ ప్యాక్‌లు అందజేసి సత్కరించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

**- క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు సర్పంచ్ వీరప్ప**
**- బహిరన్ దిబ్బలో ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.. యువతను ప్రోత్సహించిన ఏఎస్ఐ జనార్దన్, మాజీ సర్పంచ్ ప్రభు**



**మెదక్ జిల్లా, అల్లాదుర్గం, అక్టోబర్ 22**
**(సందేశం టైమ్స్ మెదక్ జిల్లా ఇన్‌చార్జి):**

యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని బహిరన్ దిబ్బ గ్రామ సర్పంచ్ వీరప్ప పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం బహిరన్ దిబ్బ గ్రామంలో యువత కోసం సర్పంచ్ వీరప్ప ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐకమత్యం, పట్టుదల, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు తమ ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఏఎస్ఐ జనార్దన్, మాజీ సర్పంచ్ ప్రభు తదితరులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. గ్రామస్థులు, యువకులు, క్రీడాకారులు పాల్గొని టోర్నమెంట్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# ఆకాశాన్ని తాకుతున్న సన్న బియ్యం ధరలు..
# సామాన్యులపై పెరుగుతున్న భారం!



**హైదరాబాద్, అక్టోబర్ 22 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**

తెలంగాణలో సన్న బియ్యం ధరలు భారీగా పెరుగుతుండటంతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు బియ్యం ధరల పెరుగుదల మరింత భారంగా మారుతోంది. జైశ్రీరాం రకం సన్న బియ్యం క్వింటాలు ధర రూ.9,200లకు చేరగా, సాధారణ బియ్యం బస్తా ధర రూ.2,300లకు పెరిగినట్లు వ్యాపార వర్గాల సమాచారం. ముఖ్యంగా కేవలం నాలుగు రోజుల్లోనే బియ్యం బస్తాపై రూ.300 వరకు ధర పెరగడం గమనార్హం. ఎల్‌నినో ప్రభావంతో పంటల దిగుబడిపై ఆందోళనలు నెలకొనడం, వ్యాపారులు సన్న వడ్లను పెద్ద మొత్తంలో నిల్వ చేస్తుండటం ధరల పెరుగుదలకు కారణాలుగా చెబుతున్నారు. బియ్యం ధరలు ఇలా వరుసగా పెరుగుతుండటంతో మధ్యతరగతి, పేద కుటుంబాల నెలవారీ బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం పడుతోంది. ప్రభుత్వం స్పందించి మార్కెట్‌లో బియ్యం ధరలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలపై నిఘా పెంచాలని వినియోగదారులు కోరుతున్నారు.

# యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు పంపిణీ..



**(సందేశం టైమ్స్ ప్రతినిధి):**

గన్నేరువరం: మండల కేంద్రంలోని యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా బుధవారం లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్కీ డ్రాలో విజేతలుగా నిలిచిన వారికి గ్రామ సర్పంచ్ లచ్చి నర్సు, ఉప సర్పంచ్ రామంచ స్వామి, రిటైర్డ్ ఎస్ఐ ఎల్లయ్య గౌడ్, కమిటీ సభ్యులు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా భక్తులలో ఉత్సాహాన్ని పెంపొందించేందుకు లక్కీ డ్రా నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్నాలు ముగింపు సందర్భంగా దుర్గామాత విగ్రహాల నిమజ్జనం



**(సందేశం టైమ్స్ ప్రతినిధి):**

జిల్లా కేంద్రంలో సూర్యాపేట పట్టణంలో దేవి నవరాత్రులు ముగిసిన సందర్భంగా మంగళవారం, బుధవారం దుర్గ మాత విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ మినీ ట్యాంక్ బండ్ లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**(సందేశం టైమ్స్ ప్రతినిధి):**

దసరా పండుగ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ని బుధవారం ఎల్‌బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు

PRGI - TGTEL/25/A0348
జాతీయ తెలుగు దినపత్రిక
Published by తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్
సందేశం టైమ్స్
నిజం దాగదు - వాస్తవం ఆగదు



# స్థల వివాదంలో దోమకొండ 50 పడకల ఆసుపత్రి..

**-రూ.22 కోట్ల నిధులు మంజూరైనా ప్రారంభంకాని నిర్మాణ పనులు**

**-నాలుగు ఎకరాలు అవసరం ప్రతిపాదిత స్థలం 1.20 ఎకరాలే**

**-దేవునికుంట స్థలంపై ఇంకా తేలని నిర్ణయం నివేదికల కోసం ఎదురుచూపులు**

సందేశం టైమ్స్:

దోమకొండ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మంజూరైన 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం స్థల సమస్యతో ముందుకు సాగడం లేదు. సుమారు రూ.22 కోట్లతో నిర్మించాల్సిన ఈ ఆసుపత్రికి నిధులు మంజూరై ఏడాదిన్నర గడుస్తున్నా నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, దేవునికుంట ప్రాంతంలో ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి ఇరిగేషన్ శాఖ నుంచి ఇప్పటివరకు ఎలాంటి డీనోటిఫికేషన్ జారీ చేయలేదని ఆ శాఖ డీఈ స్పష్టం చేయడంతో స్థల ఎంపికపై మరింత ఉత్కంఠ నెలకొంది.ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఖరారు చేసి సంబంధిత శాఖల అనుమతులు పొందడంలో జాప్యం జరుగుతుండటంతో ప్రాజెక్టు భవిష్యత్తుపై సందిగ్ధత నెలకొంది. ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించాల్సిన కీలకమైన ఆసుపత్రి నిర్మాణం ఎప్పుడు ప్రారంభమవుతుందోనని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు.నాలుగు ఎకరాలు అవసరం.. అందుబాటులో ఉన్నది 1.20 ఎకరాలే! 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి సుమారు నాలుగు ఎకరాల స్థలం అవసరమని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే దోమకొండ గ్రామపంచాయతీ పాలకవర్గం దేవునికుంట ప్రాంతంలోని సుమారు 1.20 ఎకరాల స్థలాన్ని ప్రతిపాదిస్తూ తీర్మానం చేసి రెవెన్యూ అధికారులకు నివేదిక పంపినట్లు తెలిసింది. అవసరమైన విస్తీర్ణంతో పోలిస్తే ప్రతిపాదించిన స్థలం తక్కువగా ఉండటంతో పాటు, ఆ భూమి ఆసుపత్రి నిర్మాణానికి అనుకూలంగా ఉందా లేదా అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది.ఆసుపత్రి భవనంతో పాటు రోగుల వాహనాల పార్కింగ్, అంబులెన్సుల రాకపోకలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సరిపడా స్థలం అవసరం. ఈ నేపథ్యంలో దేవునికుంటలో ప్రతిపాదించిన భూమి ఎంతవరకు సరిపోతుంది? అదనపు స్థలం అవసరమైతే ఎక్కడి నుంచి సమకూర్చుతారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.దేవునికుంట స్థలంపై ఇంకా తేలని నిర్ణయం గతంలో దేవునికుంట ప్రాంతంలో నీరు నిల్వ ఉండేదని, అక్కడి భూమి స్వభావాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే ఆసుపత్రి నిర్మాణంపై నిర్ణయం తీసుకోవాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. భవనం నిర్మాణానికి భూమి అనుకూలత, పునాదుల పటిష్టత, స్థల విస్తీర్ణం వంటి అంశాలను సాంకేతిక నిపుణులు పరిశీలించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.మరోవైపు, స్థలానికి సంబంధించి రెవెన్యూ శాఖ నుంచి నివేదిక రావాల్సి ఉండటంతో ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అవసరమైన నివేదికలు అందిన తర్వాతే సంబంధిత శాఖలు తదుపరి చర్యలు చేపట్టే అవకాశం ఉంది. దీంతో దేవునికుంట స్థలంలోనే ఆసుపత్రి నిర్మాణం చేపడతారా? లేక ప్రత్యామ్నాయ స్థలాన్ని ఎంపిక చేస్తారా? అనేది వేచి చూడాల్సి ఉంది.ఇరిగేషన్ శాఖ నుంచి డీనోటిఫికేషన్ ఇవ్వలేదు: డీఈ దోమకొండ 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి దేవునికుంట స్థలంపై ఇరిగేషన్ శాఖ తరఫున ఇప్పటివరకు ఎలాంటి డీనోటిఫికేషన్ జారీ చేయలేదని ఇరిగేషన్ శాఖ డీఈ వెల్లడించారు. స్థల నిర్ణయానికి సంబంధించి తహసీల్దార్ (ఎమ్మార్వో) నుంచి నివేదిక కోరినట్లు తెలిపారు. రెవెన్యూ శాఖ నివేదిక అందిన తర్వాత తమ శాఖ తరఫున అవసరమైన నివేదికలను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని వివరించారు. ప్రస్తుతం ఈ వ్యవహారం ప్రక్రియలోనే ఉందని, పూర్తిస్థాయి నివేదికలు ఇంకా అందాల్సి ఉందని పేర్కొన్నారు. నివేదికలు వచ్చిన అనంతరం ఉన్నతాధికారుల పరిశీలన, నిర్ణయం మేరకు తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఆసుపత్రి నిర్మాణం కోసం ఇరిగేషన్ శాఖ నుంచి ఎలాంటి డీనోటిఫికేషన్ ఇవ్వలేదని ఆయన వివరణ ఇచ్చారు.ఈ వివరణతో ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి స్థల ఎంపిక ప్రక్రియ ఇంకా తుది దశకు చేరలేదనే విషయం స్పష్టమవుతోంది. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల నివేదికలు ఎప్పుడు పూర్తవుతాయి? ఉన్నతాధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? అనే అంశాలపై స్థానికుల్లో ఆసక్తి నెలకొంది. స్థలం ఖరారు కాక ఎదురుచూస్తున్న నిర్మాణ పనులు రూ.22 కోట్లతో నిర్మించాల్సిన ఆసుపత్రికి నిధులు మంజూరైనప్పటికీ, స్థల సమస్య కారణంగా పనులు ప్రారంభం కాకపోవడం ప్రజలకు నిరాశ కలిగిస్తోంది. స్థలాన్ని ఖరారు చేసి నిర్మాణ సంస్థకు అప్పగిస్తే పనులు ముందుకు సాగే అవకాశం ఉంది. అయితే ఏడాదిన్నరగా స్థల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుండటంతో ప్రాజెక్టు అమలులో జాప్యం ఏర్పడుతోంది.నిర్దీత గడువులోగా నిర్మాణ పనులు ప్రారంభం



కాకపోతే మంజూరైన నిధుల వినియోగంపై ఎలాంటి ప్రభావం పడుతుంది? నిధుల గడువు విషయంలో ఏమైనా సమస్యలు ఎదురవుతాయా? అనే అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. 30 పడకల ఆసుపత్రిలో వసతుల కొరత.. మెరుగైన వైద్యం కోసం కామారెడ్డికి పరుగులు ప్రస్తుతం దోమకొండలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు సరిపోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో మెరుగైన వైద్యం అవసరమైన రోగులను కామారెడ్డికి తరలించాల్సి వస్తోందని చెబుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో దూరప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో రోగులు, వారి కుటుంబ సభ్యులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు. 50 పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే దోమకొండతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా గర్భిణులు, వృద్ధులు, చిన్నపిల్లలు, పేద కుటుంబాలకు అత్యవసర వైద్యం స్థానికంగానే అందుబాటులోకి వస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించాలి దేవునికుంటలో ప్రతిపాదించిన స్థలం విస్తీర్ణం, భూమి స్వభావం, సాంకేతిక అంశాల పరంగా అనుకూలంగా లేకపోతే అవసరమైన విస్తీర్ణంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వ భూమిని గుర్తించాలని స్థానికులు కోరుతున్నారు. అన్ని శాఖల నివేదికలు, అనుమతులు త్వరితగతిన పూర్తి చేసి ఆసుపత్రి నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని సూచిస్తున్నారు.జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి స్థల సమస్యను పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. నిధులు మంజూరైన ఆసుపత్రి నిర్మాణం కేవలం స్థల ఎంపిక కారణంగా మరింత జాప్యం కాకుండా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.ప్రజారోగ్యానికి ఎంతో కీలకమైన 50 పడకల ఆసుపత్రి నిర్మాణంపై అధికారులు త్వరగా తుది నిర్ణయం తీసుకుని పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని దోమకొండ మండల ప్రజలు ఆశిస్తున్నారు.

1

# ఆత్మకూరులో ఘనంగా రావణ వధ కార్యక్రమం

**- హన్మకొండ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి**



సందేశం టైమ్స్:

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో పర్వతగిరి మహేశ్వరీ రాజు సర్పంచ్, గ్రామ కాంగ్రెస్, పార్టీ, గ్రామస్తుల,ఆధ్వర్యంలో రావణ వధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట రామిరెడ్డి చేతుల మీదుగా రావణ వధ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ (టీఆర్ఎస్), తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులను కార్యక్రమ వేదికపైకి ఆహ్వానించి గౌరవించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఒకే వేదికపై పాల్గొనడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించిన రావణ వధ కార్యక్రమాన్ని తిలకించేందుకు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విజయదశమి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆత్మీయ విందు ఏర్పాటు



సందేశం టైమ్స్:

దసరా విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేటలోని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ముస్లిం, క్రైస్తవ సోదరుల కోసం దసరా వేడుకలు నిర్వహించి, ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం మతసామరస్యం, సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వంతో జీవించాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ గౌరవించుకుంటూ, పరస్పర ప్రేమాభిమానాలతో ముందుకు సాగినప్పుడే సమాజంలో నిజమైన ఐక్యత సాధ్యమవుతుందని పేర్కొన్నారు.భిన్నత్వంలో ఏకత్వానికి సూర్యాపేట నిదర్శనం అని, అన్ని మతాల ప్రజలు సోదరభావంతో కలిసి మెలిసి జీవించడం మన ప్రాంత ప్రత్యేకత అని తెలిపారు. పండుగలు కేవలం ఆచారాలకే పరిమితం కాకుండా, మనుషుల మధ్య ఆత్మీయతను పెంపొందించి, ఐక్యతను బలోపేతం చేయాలని అన్నారు.అన్ని మతాల పండుగలను గౌరవిస్తూ, ప్రతి ఒక్కరితో ఆత్మీయ సంబంధాలను కొనసాగించడం మన సంస్కృతిలో భాగమని పేర్కొంటూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలి

**- మొదటి ప్రాధాన్యత ఓట్లు తోనే విజయం సాధించాలి-జారె**

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన అశ్వారావుపేటలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం**

సందేశం టైమ్స్:

త్వరలో జరగనున్న ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో శ్రీశ్రీ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎన్నికల ప్రచార ప్రణాళిక పట్టభద్రులను కలవడం పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు ఈ సమావేశానికి ఖమ్మం లోక్‌సభ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ముఖ్య



అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ విధానాలను అభ్యర్థి గెలుపు ఆవశ్యకతను వివరించాలని తెలిపారు గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ శ్రేణులన్నీ ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు పార్టీలో ఎలాంటి వర్గ విభేదాలకు తావివ్వకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వ్యక్తిగత అభిప్రాయాలను పక్కనపెట్టి పార్టీ అభ్యర్థి గెలుపునకు ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు సూచించారు ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలు ప్రచారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కార్యకర్తల మధ్య సమన్వయం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేసి పార్టీ విజయానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల పార్టీ బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి రామ బాణం బహూకరణ

సందేశం టైమ్స్:



విజయదశమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఘనమైన రావణ వధ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ శ్రీరాముడి బాణాన్ని బహూకరించారు.ఈ సందర్భంగా విజయదశమి పర్వదినం సందర్భంగా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించిన రావణ వధ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విజయదశమి ఉత్సవ సమితి అధ్యక్షుడు రావుల సుదర్శన్, మాజీ శాసన సభ్యులు

PRGI - TGTEL/25/A0348
జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
నిజం దాగదు - వార తగదు
Published by తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్



# దసరా పండుగ, శ్రీదేవి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పాల్వంచలో పలు ప్రాంతాల్లో పూజల్లో పాల్గొన్న

- డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల, కార్పొరేటర్ విమలాదేవి
- పాత పాల్వంచ మైసమ్మతల్లి, సంజయ్ నగర్ శ్రీమహాలక్ష్మమ్మ దేవాలయాల్లో పూజలు చేసిన కొత్వాల దంపతులు
- పాత పాల్వంచలో అన్నదానంలో పాల్గొన్న కొత్వాల
- పెద్దమ్మతల్లి ఎంతో మహిమ కలిగిన దేవత
- పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల

సందేశం టైమ్స్:

పెద్దమ్మతల్లి ఎంతో మహిమ కలిగిన దేవత అనీ, నిత్యం మనందరమూ పూజించాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దసరా పండుగ, శ్రీదేవి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మంగళవారం కొత్వాల, పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు, కుటుంబసభ్యులు పాల్గొని, పూజలు చేశారు. పాత పాల్వంచ మైసమ్మతల్లి దేవాలయంలో ఆలయ పూజారి పురాణం పవన్ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్, రౌతు మల్లేష్, కరుకుల సతీష్, వెలివేటి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. స్పాంజ్ ఐరన్ సంజయ్ నగర్ లోని శ్రీ శ్రీమహాలక్ష్మమ్మ దేవాలయంలోజరిగిన పూజల్లో కొత్వాల దంపతులతోపాటు కంచెర్ల బాలకృష్ణ, కుమారులు, కొత్వాల ఉమా మహేశ్వరరావు, చల్లా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. పాత పాల్వంచలో అన్నదానం అమ్మ యూత్ కమిటీ ఆధ్వర్యంలో



సుమారు రెండు వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కట్టా సత్యనారాయణ, కట్టా మోహన్ కృష్ణ, ఏనుగుల వెంకటేశ్వర్లు, దామెర్ల వెంకటేశ్వర్లు, కంచర్ల రామారావు, దామర్ల హరి, గడ్డం నరేష్, బూసి శ్రీను, బొందిలా రాంబాబు, బండారు తేజ, బొందిలా బాలు, కె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# బైకును కారు ఢీకొని అల్మాయిపేట్ కు చెందిన యువకుడు మృతి

సందేశం టైమ్స్:



అందోల్ నియోజకవర్గం అందోల్ మండలం అల్మయిపేట్ గ్రామం వద్ద ఫ్లైఓవర్ శాంక్షన్ అయినప్పటికీ నిర్మించడంలో లోపంతో గ్రామంలో ఉన్న యువకుడు చనిపోవడం చాలా బాధాకరం 161 జాతీయ రహదారిపై గతంలో మూడు ఫ్లై ఓవర్లు సాంక్షన్ అయినయ్ అని పేపర్ల మట్టుకే ప్రకటనలు వచ్చాయి కానీ నిర్మాణంలో శూన్యం అదే సందర్భంలో ఆందోల్ మండలం అల్మైపేట గ్రామం వద్ద చౌటకూర్ నుంచి అల్మాయిపేట్ గ్రామానికి వస్తుండగా యూటర్న్ చేసుకునే సందర్భంలో ఎర్రారం గ్రామం నుంచి వస్తున్న కారు వాహనం స్పీడు వల్ల గ్రామానికి చెందిన యువకుడు రాయిని శ్రీకాంత్ అనే యువకుడు బైక్ పై దాడుతున్న సమయంలో కారు బైకు యాక్సిడెంట్ కావడంతో బైక్ పై వెళుతున్న శ్రీకాంత్ అక్కడికక్కడ దెబ్బలు తాకి పడిపోవడంతో ఆసుపత్రికి తీసుకుపోతున్న సమయంలో మార్గమధ్యంలో ఆయన చనిపోవడం జరిగింది యాక్సిడెంట్ జరిగిన సందర్భాన్ని స్థానిక ఎస్సై గిరి శ్రీకాంత్ వారి బృందంతో పర్యవేక్షిస్తున్నారు కేసు నమోదు చేసుకొని వారు దర్యాప్తు చేస్తున్నారు

# నందిగామ మున్సిపల్ ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం

- చైర్మన్ అభ్యర్థి శాఖమూరు వంశీధర్‌తో పాటు 26 మంది కౌన్సిలర్లకు బీ-ఫారాలు అందజేత

సందేశం టైమ్స్:

నందిగామ మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు నందిగామ పట్టణంలోని కాకాని నగర్‌లో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ కలిసి మున్సిపల్ టీడీపీ చైర్మన్ అభ్యర్థి శాఖమూరు వంశీధర్ 26 మంది కౌన్సిలర్ అభ్యర్థులకు బీ-ఫారాలను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రతి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కూటమి ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని తెలిపారు సమిష్టి కృషితో మంచి మెజారిటీ సాధించి నందిగామ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకునే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు రెండు ఓట్లతో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వండి నందిగామ మున్సిపాలిటీ అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు తమ రెండు ఓట్లను సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ అభ్యర్థితో పాటు తమ వార్డు కౌన్సిలర్ అభ్యర్థికి కూడా ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు నాయకులు కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేయాలని ప్రతి వార్డులో ప్రజల మద్దతు కూడగట్టుకుని నందిగామ మున్సిపాలిటీలో కూటమి విజయానికి బాటలు వేయాలని ఆమె పిలుపునిచ్చారు

# విజయదశమి వేడుకల్లో పాల్గొన్న జగిత్యాల మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

సందేశం టైమ్స్:



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణంలోని 40వ వార్డులో రుద్ర భవాని సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పూజల అనంతరం అమ్మవారి సన్నిధిలో జమ్మి చెట్టును ఏర్పాటు చేయగా,ఈ జమ్మి పూజా కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మి ఆకులను పరస్పరం పంచుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను ఘనంగా జరుపుకోవడం మన సంప్రదాయమని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువసేన సభ్యులు, 40వ వార్డు ప్రజలు, మహిళలు, భక్తులు, భగవత్ బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను భక్తిప్రపత్తులతో నిర్వహించారు

# కాళిదాస్ షార్ట్ ఫిలిం ప్రారంభించిన, గ్రామ సర్పంచ్ పెసరు రాణి గోవర్ధన్ రెడ్డి ఎస్ఐ రామ్మోహన్ దర్శకుడు జలగం ఇనేష్

సందేశం టైమ్స్:

ఖానాపురం మండలం మంగళవారిపేట గ్రామానికి చెందిన జలగం రజిత రమేష్ దంపతులకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు జలగం మహేష్ కువైట్ లో జాబ్ చేస్తున్నారు. చిన్న కుమారుడు జలగం ఇనేష్ వరంగల్ ఎల్బీ కాలేజీలో డిగ్రీ పూర్తి చేసుకొని హైదరాబాద్ లో ప్రవేట్ జాబ్ చేస్తూ, షార్ట్ ఫిలిం దర్శకుడిగా జలగం ఇనేష్ కాళిదాస్ షార్ట్ ఫిలిం ను పూర్తిచేసి బుధరావుపేట గ్రామంలో విజయదశమి సందర్భంగా రావణవధ ఉత్సవాలలో కాళిదాస్ షార్ట్ ఫిలింలో దర్శకుడు జలగం ఇనేష్ గ్రామ సర్పంచ్ పెసరు రాణి గోవర్ధన్ రెడ్డి, ఎస్ఐ రామ్మోహన్, ఉపసర్పంచ్ సింగు సుధాకర్, దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శేరు మధు, పసునూరి పులి, వెంకన్న, పల్స ప్రశాంత్, మోడం ఎల్లగౌడ్, పొలం నరేష్ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో షార్ట్ ఫిలింను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కాళిదాస్ షార్ట్ ఫిలిం దర్శకుడు జలగం ఇనేష్ మాట్లాడుతూ.. మీ అందరి ఆశీర్వాదంతో నా తల్లిదండ్రుల దీవెనలతో ఈ షార్ట్ ఫిలిం సక్సెస్ కావాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. షార్ట్ ఫిలిం బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో పైనేని ఉదయ్ కిరణ్, కొమ్ము శశాంక్, మోడం సాయికుమార్, సంజయ్, పులిగిల్ల విజయ్, ధరన్, ఇంతియాజ్ పాషా, ఓర్సు అరుణ్, కొమ్ము సాత్విక్ బుధరావుపేట మంగళవారిపేట ధర్మారావుపేట గ్రామస్తులు మహిళలు యువత గ్రామ పెద్దలు ఆల్ పార్టీ రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కీసర వారి ఆధ్వర్యంలో ఘనంగా దసరా అన్నదాన మహోత్సవం

# స్వామి బంకేట్ హాల్ ప్రారంభోత్సవం : డాక్టర్ ప్రవళిక

సందేశం టైమ్స్:



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో స్వామి బంకేట్ హాల్ ను నూతనంగా ఏర్పాటు చేయగా ఈ బంకేట్ హాల్ ప్రారంభోత్సవం కు ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకులు మాజీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొల్లి స్వామి కూతురు డాక్టర్ ప్రవళిక ఎం బి బి ఎస్, ఓ ఎస్, సూపర్ స్పెషాలిటీ గ్యాస్ట్రో చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిపారు అనంతరం స్వామి బంకెట్ హాల్ ఓనర్( గౌతమి బుద్ధ ఫంక్షన్ హాల్ ఓనర్ ) బొల్లి స్వామి మాట్లాడుతూ ధర్మారం మండల కేంద్రంలో మల్లన్న దేవుని గుట్ట క్రింద గల గౌతమి బుద్ధ ఫంక్షన్ హాల్ ప్రక్కన ఈ బంకేట్ హాల్ ఏర్పాటు చేశామని పుట్టినరోజు వేడుకలకి ఎంగేజ్మెంట్ మ్యారేజ్ డే లకు గెట్ టుగెదర్ , సారీ ఫంక్షన్స్, కుల సంఘాల మీటింగ్లకు ఏజెంట్లు మీటింగులకు కాన్ఫరెన్స్ మీటింగ్లకు వివిధ కార్యక్రమాలకు అందుబాటు ధరలలో ఉంటదని మన చుట్టుపక్కల ప్రాంతాల వారికి చాలా అణువుగా తక్కువలో ఎక్కువ సౌకర్యంతో అందరికీ అందుబాటులో ఉంటదని తెలియజేస్తూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు బంకెట్ హాల్ బుకింగ్ కొరకు సెల్ నెంబర్ 9440645523 ,8331812454 ఈ నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బొల్లి. స్వామి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

సందేశం టైమ్స్:



ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర గ్రామంలో దసరా పండుగను పురస్కరించుకుని భారీ అన్నదాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు భవాని మాల ధరించిన భక్తులు మరియు కీసర గ్రామ పెద్దల ఆర్థిక సహకారంతో ఈ అన్నదానాన్ని ఏర్పాటు చేశారు సుమారు 3 వేల మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు కీసరతో పాటు గండేపల్లి పెండ్యాల వేములపల్లి తదితర గ్రామాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది ఆలయ కమిటీ సభ్యుడు కాసాని ముతేశ్వరరావు గురుస్వామి మాట్లాడుతూ గత ఐదేళ్లుగా భవాని భక్తులమంతా కలిసి గ్రామ పెద్దల సహకారంతో ప్రతి ఏటా ఈ అన్నదానాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు